క్లుప్తంగా

బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



తాడ్వాయి: మండలంలోని బ్రాహ్మణపల్లి శివారులో చేపడుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను ఆదివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ పరిశీలించారు. పనులను నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.

దీక్షకు మద్దతు తెలిపిన న్యాయవాదులు



భిక్కనూరు: ఎంఎస్ఎన్ పరిశ్రమ నుంచి విడుదల అవుతున్న వ్యర్థాల నుంచి రక్షించాలని కోరుతూ కాచాపూర్‌లో చేపట్టిన నిరసన దీక్షలు 55వ రోజుకు చేరుకున్నాయి. ఆదివారం కామారెడ్డి న్యాయవాద జేఏసీ ప్రతినిధులు జగన్నాథం, నర్సింహారెడ్డి, వెంకటరాంరెడ్డి వారికి మద్దతుగా నిరసన దీక్షలో కూర్చున్నారు.

బీఆర్ఎస్, బీజేపీల నుంచి కాంగ్రెస్‌లో చేరిక



కామారెడ్డి టౌన్: ఎల్లారెడ్డి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు ఆదివారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ మంత్రి షబ్బీర్ అలీ సమక్షంలో చేరారు. రాజంపేట మండలం బీజేపీ సీనియర్ నాయకులు రోశయ్య, తాడ్వాయి మండల బీఆర్ఎస్ నాయకుడు ప్రకాష్‌రెడ్డితో పాటు పలువురు ఆ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు.

'మన్‌కీ బాత్'ను తిలకించిన బీజేపీ నేతలు



ఎల్లారెడ్డిరూరల్: ప్రధాని నరేంద్రమోదీ నిర్వహించిన మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు ఆదిఆరం స్థానిక బీజేపీ కార్యాలయంలో వీక్షించారు. కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ కోసం తీసుకుంటున్న చర్యల గురించి ప్రధాని వివరించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ఎన్ రెడ్డి, బాలకిషన్, సతీష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు పొందిన కౌన్సిలర్‌కు సన్మానం



కామారెడ్డి అర్బన్: రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణ ప్రగతి కింద ఉత్తమ కౌన్సిలర్ అవార్డు అందుకున్న 36వ వార్డు కౌన్సిలర్ పంపరి లత దంపతులను ఆదివారం స్థానికులు సన్మానించారు. అవార్డు రావడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని కౌన్సిలర్ లత పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు పంపరి శ్రీనివాస్, కాలనీవాసులు పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు పొడిగించాలి

కామారెడ్డి రూరల్: బీసీ కులాలకు ఇచ్చే రూ.లక్ష ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకునేందుకు గడువు పొడిగించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారంతో గడువు ముగుస్తున్నా సర్వర్‌లో ఏర్పడిన సాంకేతిక సమస్య కారణంగా చాలా మంది దరఖాస్తు చేసుకోలేక పోతున్నారని పేర్కొన్నారు.

మాజీ జెడ్పీటీసీకి కన్నీటి వీడ్కోలు

భిక్కనూరు: రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడు, మాజీ జెడ్పీటీసీ రామిండ్ల సత్యలింగం అంత్యక్రియలు భిక్కనూరులో ఆదివారం నిర్వహించారు. ప్రభుత్వ విప్ గంప గోవర్దన్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గాలిరెడ్డి, సర్పంచ్ తుడ్కి వేణు, ఏపీపీ నంద రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో సమస్యల తిష్ట

- నీళ్లు లేక భక్తుల ఇబ్బందులు



ఆలయ ప్రాంగణంలో పెరిగిన పిచ్చి మొక్కలు

మాచారెడ్డి: మండలంలోని గజ్యానాయక్ తండా చౌరస్తాలోని వెంకటేశ్వర ఆలయంలో సమస్యలు తిష్ట వేశాయి. ఆలయంలో వెంకటేశ్వర స్వామి, వీర హనుమాన్, సాయి బాబా, సంతోషి మాత, రాజ రాజేశ్వర స్వామి, నవగ్రహ దేవతలు కొలువై ఉన్న ఈ ఆలయాన్ని మినీ మినీ తిరుపతిగా పిలుస్తారు. కనీసం నీటి వసతి కూడా లేకపోవడంతో ఇటు భక్తులు అక్కడ నివాసం ఉన్న పూజారి ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ఎగ్జిక్యూటివ్ అధికారి పట్టించుకున్న పాపాన పోలేదు. రెండు బోర్లు ఉన్నప్పటికీ నీటిని నిల్వ చేసేందుకు ట్యాంక్ ఏర్పాటు చేయకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఆలయంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో పాలకవర్గం సభ్యులు విఫలమవుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కనీసం ఆలయ పరిసర ప్రాంతాల్లో మరుగుదొడ్లు కూడా ఏర్పాటు చేయకపోవడం శోచనీయం.

ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం



ఆలయం వద్ద నీటి సమస్యతో పాటు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నాం. మా కుటుంబంతో పాటు ఆలయంలో నిద్రించే భక్తులూ ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలి.
– రాఘవ చారి, ఆలయ పూజారి

ఉన్నతాధికారులకు నివేదిక పంపుతాం

ఆలయం వద్ద నెలకొన్న నీటి సమస్య, మరుగు దొడ్లు, పూజారి నివాస గృహం ఏర్పాటు సమస్యపై ఉన్నతాధికారులకు నివేదిక పంపుతాం.
– ప్రభు, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

కాంగ్రెస్ హయాంలోనే తాగునీటికి పరిష్కారం



దివంగత సీఎం వైఎస్సార్, మాజీ మంత్రి షబ్బీర్ అలీ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నేతలు

సదాశివనగర్: కాంగ్రెస్ హయాంలో దివంగత సీఎం వైఎస్సార్, మాజీ మంత్రి షబ్బీర్ అలీ తాగునీటి సమస్యకు పరిష్కారం చూపారని ఆ పార్టీకి చెందిన రామారెడ్డి జెడ్పీటీసీ, జెడ్పీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మర్కల్ మల్లన్నగుట్ట వద్ద వైఎస్సార్, షబ్బీర్ అలీ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పోసానిపేట్ సర్పంచ్ గీరెడ్డి మహేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మద్దెల బాగయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోతి లింగారెడ్డి, జైపాల్‌రెడ్డి, జనగామ రాజు, గాదారి సర్సారెడ్డి, సంతోష్ పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, కవీన్ తదితరులు పాల్గొన్నారు.

భానుడి భగభగ.. రోడ్లన్నీ ఖాళీ



బీబీపేటలో జనం లేక ఖాళీగా ఉన్న రోడ్లు

బీబీపేట: ఎండ తీవ్రంగా ఉండటంతో ప్రజలు బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు. అవసరం ఉంటే తప్ప బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. ఉదయం 10 గంటల తర్వాత ఎండలు తీవ్రతరం కావడంతో వడ గాలుల వల్ల జనం ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. దుకాణాలు సైతం మధ్యాహ్నం పూర్తిగా మూసివేస్తున్నారు.

కురుమ విద్యార్థులకు సన్మానం



కురుమ విద్యార్థులను సన్మానిస్తున్న నాయకులు

భిక్కనూరు: పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపి అధిక మార్కులు సాధించిన కురుమ కులానికి చెందిన విద్యార్థులకు కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో ఆదివారం నగదు ప్రోత్సాహకం అందించి అనంతరం సన్మానించారు. కార్యక్రమంలో కురుమ చైతన్య సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబల్ల సాయినిఖిల్, ప్రతినిధులు బీరయ్య, పెద్దోళ్ల బీరయ్య, భిక్షపతి, పరుశురాములు, కోరే మహేందర్, మాసుల రమేశ్, ఎన్నారపు మల్లయ్య, దావాజి శివరాజు, బియ్య సాయిలు, ఓన్నాసుల స్వామి ఎన్నారపు కుమార్, అంబల్ల మహేశ్, ప్రశాంత్, మధు, సురేశ్, రాకేశ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో బాలికల ప్రతిభ



బాలికలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ముదిరాజ్ ఉద్యోగుల సంఘం నాయకులు

భిక్కనూరు: కరాటేలో ప్రతిభ చూపి ఇండో నేపాల్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైన భిక్కనూరుకు చెందిన నంద శ్రీనిధి, నంద శ్రీహిత, ఉప్పరి శ్రీనిధిలను ప్రోత్సహించేందుకు నగదు బహుమతి అందజేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్, ఏపీపీ నంద రమేశ్, సీనియర్ న్యాయవాది గజ్జెల భిక్షపతిలు ఒక్కొక్కరు రూ. 10 వేల చొప్పున ముదిరాజు ఉద్యోగుల సంక్షేమ సంఘానికి అందజేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గంగళ్ల స్వామి, ప్రతినిధులు ఉప్పరి రాములు, పున్న లక్ష్మీనారాయణ, చల్మెడ యాదగిరి, ఉప్పరి యాదగిరి, దేవుని శంకర్, ఉప్పరి బాల శ్రీకాంత్, గంగల్ల నర్సింలు, నంద లింగం పాల్గొన్నారు.

అవార్డు దక్కడం హర్షనీయం



మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌ను సన్మానిస్తున్న ఏఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు

బాన్సువాడ: బాన్సువాడ మున్సిపాలిటీకి ఉత్తమ మున్సిపాలిటీగా అవార్డు రావడం హర్షనీయమని ఏఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్ అన్నారు. ఆదివారం మున్సిపల్ కార్యలయంలో చైర్మన్ జంగం గంగాధర్, కమిషనర్ రమేష్‌లను సన్మానించారు. అవార్డు వచ్చేందుకు కృషి చేసిన పాలకవర్గంతో పాటు కార్మికులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, ఏఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు మంజూర్, సాయికుమార్, సంగు, బాలకృష్ణ, రెడ్డిపర్వన్న, మహిపాల్, బంగారు రవి, పర్వయ్య పాల్గొన్నారు.

కమ్యూనిటీ షెడ్డు నిర్మాణ పనుల పరిశీలన



దోమకొండ: దోమకొండలో ఎస్సీ కమ్యూనిటీ షెడ్డు నిర్మాణ పనులను జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, సర్పంచ్ నల్లపు అంజలి పరిశీలించారు. షెడ్డు నిర్మాణానికి ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ రూ.4 లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు.



మేజర్‌వాడిలో కిందకు వేలాడుతున్న తీగలు



కట్టె సపోర్టుతో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

ప్రమాదం అంచున విద్యుత్ తీగలు

నాగిరెడ్డిపేట: మండలంలోని మేజర్‌వాడి గ్రామ పంట పొలాల్లో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నా ట్రాన్స్ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారు. అదేవిధంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ స్తంభాలు ఒక వైపు వంగిపోయి కిందపడే పరిస్థితి ఉన్నా సరిదిద్దే ప్ర యత్నం చేయడం లేదు. ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

సీఎం చొరవతో ఇంటింటికీ తాగునీరు

- దశాబ్ది ఉత్సవాల్లో ఎమ్మెల్యే జాజాల సురేందర్
- గ్రామ గ్రామాన ఘనంగా నీళ్ల పండుగ



తాడ్వాయిలో ఉత్తమ వాటర్‌మన్‌గా ఎంపికైన అరవింద్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సురేందర్

తాడ్వాయి/సాక్షి నెట్‌వర్క్: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై గ్రామ గ్రామాన నీళ్ల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించి అనంతరం వాటర్ మన్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తాడ్వాయిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాట్లాడుతూ ఇంటింటికీ తాగునీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ప్రతి ఇంటింకీ మిషన్ భగీరథ పథకం ద్వారా నాణ్యమైన తాగు నీటిని అందిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో తాడ్వాయి ఎంపీపీ కొడిరవి, వైస్ ఎంపీపీ నర్సిములు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సంజీవులు తదితరులు పాల్గొన్నారు.



అన్నాసాగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న స్థానికులు



కోనాపూర్‌లో..



నాగిరెడ్డిపేటలో..



రాఘవపూర్‌లో వాటర్‌మన్‌కు సన్మానం..



రాజంపేటలో..



రామారెడ్డిలో..



చిన్నకొడప్‌గల్‌లో..



పెద్దకొడప్‌గల్‌లో..

ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి



మంత్రి శ్రీనివాస్ యాదవ్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఒప్పంద అధ్యాపకులు

కామారెడ్డి అర్బన్: పీవీ నర్సింహరావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న ఒప్పంద పద్ధతిన పని చేస్తున్న బోధనా సిబ్బందిని క్రమబద్ధీకరించాలని కామారెడ్డి డెయిరీ ఒప్పంద అధ్యాపకులు ఆదివారం రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి వినతిప్రతం అందజేశారు. సీఎం కేసీఆర్‌తో మాట్లాడి న్యాయం చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు వారు వెల్లడించారు. కార్యక్రమంలో ఒప్పంద అధ్యాపకుల సంఘం ప్రతినిధులు జె.రవీందర్, ఎం.కిషన్, టీవీ మాధవి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే హన్మంత్ సింధే

బిచ్కుంద: మండల కేంద్రమైన బిచ్కుందకు చెందిన మైపత్ ఎంకయ్యకు ఎమ్మెల్యే హన్మంత్ సింధే ఆదివారం సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అశోక్, ఏఎంసీ చైర్మన్ నాగ్‌నాథ్ పటేల్, నాయకులు నాల్చర్ రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక..

■ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడి నియామకం



వడ్ల బాల్‌రాజు

సదాశివనగర్: విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడిగా వడ్ల బాల్‌రాజు, ప్రధాన కార్యదర్శిగా రాజమహేందర్, కోశాధికారిగా వడ్ల వెంకటేశం ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వడ్ల నర్సింలు, బాల్‌చంద్రం, భాస్కర్, లింగం, మహేశ్, శేఖర్, రాజేందర్, నర్సింలు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

■ కుమ్మరి సంఘం..



దోమకొండ: మండల కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడుగా సాహెబ్‌గారి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడిగా దుంపటి కాశయ్య, కమిటీ సభ్యులుగా విజయ్‌కుమార్, రాచర్ల రవీందర్, మీడియా ఇంచార్జిగా దుంపటి గంగాధర్, ఉపాధ్యక్షులుగా బాబు, శనిగరం రాజు, ప్రధాన కార్యదర్శిగా సేనాపతి, కోశాధికారిగా సంతోష్, సహాయ కార్యదర్శులుగా డాకూరి శంకర్, కుమ్మరి ప్రభాకర్ ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు కుమ్మరి రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి డాకూరి మోహన్ అధ్యక్షతన వారిని ఎన్నుకున్నారు.

సంక్షిప్తం

టికెట్ల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలి

కామారెడ్డి క్రైం: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున ఆర్య క్షత్రియ కులస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆర్యక్షత్రియ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాంకిషన్‌రావు నాయకులను డిమాండ్ చేశారు.

పలు గ్రామాల్లో గడప గడపకు కాంగ్రెస్

ఎల్లారెడ్డి: మండలంలోని సబ్దల్‌పూర్, దావల్‌మల్కపల్లి, మత్తమాల, మల్కాపూర్ గ్రామాల్లో పీసీసీ ఉపాధ్యక్షుడు మదన్‌మోహన్ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. అన్ని వర్గాల వారికి ప్రయోజనం చేకూరాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు.

వాహనాల తనిఖీ

ఎల్లారెడ్డి: మద్యం సేవించి వాహనాలను నడిపితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై గణేష్ హెచ్చరించారు. ఆదివారం పట్టణంలో వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారులు లైసెన్స్ తమ వద్ద ఉంచుకోవాలన్నారు.

గుండెపోటుతో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి మృతి

బాన్సువాడ: బాన్సువాడ మార్కెట్ కమిటీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి విరేశం గుప్త (35) గుండెపోటుతో మృతి చెందాడు. జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు పాత బాలకృష్ణ తెలిపారు.

జానపద కళాకారుడు..

లింగంపేట: లింగంపేటకు చెందిన జానపద కళాకారుడు పంతులు రాములు (60) అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన 40 ఏళ్లుగా వీధి నాటకాలు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆయన వందలాది మందికి వీధి నాటకాలపై శిక్షణ ఇచ్చి కళాకారులుగా తయారు చేశారు. ఆయన మృతి పట్ల ఎమ్మెల్యే జాజాల సురేందర్ విచారం వ్యక్తం చేశారు.

బీసీ బంధు ప్రకటించాలి

కామారెడ్డి అర్బన్: దళిత బంధు తరహాలో బీసీలను ఆదుకునేందుకు బీసీ బంధు పథకాన్ని అమలు చే యాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సాప శివరాములు డిమాండ్ చేశారు. బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం జిల్లాలో 16 వేల మంది దరఖాస్తు చేసుకున్నా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.

చిత్తు బొత్తు ఆడుతున్న పలువురి అరెస్టు



నాగిరెడ్డిపేట: మండలంలోని రాఘవపల్లి గ్రామ శివారులో ఆడుతున్న చిత్తు బొత్తు స్థావరంపై ఆదివారం దాడి చేసి 12 మందిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. వారి నుంచి రూ.8,790 స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

అధ్వానంగా తయారైన రోడ్డు

తాడ్వాయి: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నుంచి చిట్యాల వరకు రోడ్డు అధ్వానంగా తయారైంది. రోడ్డుపై గుంతలు ఏర్పడ్డా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆరోపించారు. ద్విచక్రవాహనాల్లో వెళ్లే వారు కిందపడి పలువురు గాయపడ్డారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కామారెడ్డి & ఎల్లారెడ్డి
96034 62494
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
యం. మధుసూధన్ (ACO) : 9951027699
ఎల్లారెడ్డి: డి.యస్.ఎస్. గౌడ్ : 9573130288
కామారెడ్డి : కె. రాజు : 9949699861
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899